తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
17 డిసెంబర్ 2024
పేజీలు : 08

# యువతకు అతనొక చైతన్య దీప్తి!



- విద్యార్థులకు మార్గదర్శకుడు..
- వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించిన దార్శనికుడు..
- కార్పొరేట్ కళాశాలలగడీలు బద్దలు కొట్టిన ధైర్యశాలి...
- సామాజిక స్పృహ నిండుగా ఉన్న మానవతావాది
- నేడే బాణాల వెంకటరెడ్డి వర్ధంతి..



**కోదాడ,జనంసాక్షి:**
నీకోసం జీవిస్తే నీలోనే ఉంటావు ! జనం కోసం జీవిస్తే జనంలో ఉంటావు అని బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలను అక్షర సత్యం చేసిన ప్రముఖ విద్యావేత్త బాణాల వెంకటరెడ్డి. విప్లవ భావాలు పునికి పుచ్చుకొని, పెట్టుబడి దారులు పేద వర్గాలపై చేస్తున్న అణిచివేతను చూసి పెట్టుబడి వర్గాలపై, పెత్తందారులపై, ఎదురు తిరిగి నిలబడ్డాడు... ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని ప్రభుత్వ పనితీరును ఎండగట్టాడు... మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకొని మృత్యువు ఆయనను కబలించింది. కండ్ల ముందే విద్యా కుసుమ నేలరాలింది... ఆయన చేసిన సేవ, విద్యపై ఆయనకున్న మక్కువా కోదాడ పట్టణంలో ఇప్పటికీ ఎప్పటికీ యాది ఉంటుంది. ఆయన చూపిన మార్గం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది... ఆయనే బడుగు బలహీన వర్గాల గొంతుక బాణాల వెంకట్ రెడ్డి...



## ముక్కోటి ఉత్సవాలకు రండి

**భద్రాచలం, డిసెంబర్ 16, (జనంసాక్షి):**
సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించే ముక్కోటి (జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనం) ఉత్సవాలకు రండని దేవస్థానం ఎల్ రమాదేవి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ ను ఆహ్వానించారు. సోమవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో వారికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం వారి చేతులు మీదుగా వాల్ పోస్టర్స్, ఇన్విటేషన్ కార్డులు ఆవిష్కరింపజేశారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసిన చినపాక రమేష్



**రామన్నపేట, డిసెంబర్ 16 (జనంసాక్షి):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి చినపాక రమేష్ సోమవారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించినట్లు ఆయన తెలిపారు.

## క్రీడా పోటీల్లో క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరచాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో,డిసెంబర్ 16,(జనం సాక్షి)**
సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులు, మంచి నైపుణ్యాన్ని కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల16 నుండి 21 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అంతేకాక సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభ సూచకంగా క్రీడా పథకాన్ని ఎగురవేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి,జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యంమన్నారు.అందువల్ల క్రీడాకారులు వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా కంబాలపల్లి మహా లక్ష్మమ్మ జాతర ఉత్సవాలు..

### మహా లక్ష్మమ్మ అమ్మ వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



**చందంపేట డిసెంబర్ 16 జనంసాక్షి :**
చందంపేట మండల పరిధిలోని కంబాల పల్లి గ్రామంలో నిర్వహించిన మహా లక్ష్మమ్మ వారి జాతర ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,మహా లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఆ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.అనంతరం పలువురు నేతలు ఏర్పాటు చేసిన ప్రభ స్టేజ్ మీద గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కష్టకాలంలో నా వెంట ఉన్న ప్రతి కార్యకర్తకు ,నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.కంబాల పల్లి గ్రామస్తులు అత్యవసర పరిస్థితుల్లో అటవీ ప్రాంతం నుంచి రాత్రి వేళ దూర ప్రాంతాలకు వైద్యం చేయించుకోవడానికి పోకుండా మీ దగ్గరనే ఒక ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించాను అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మిత్రపక్షాల నాయకులు,యువజన విభాగ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి : ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 16 జనంసాక్షి :**
తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి తిరిగి ప్రారంభం అయ్యాయి. అసెంబ్లీలో పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది.ప్రశ్నోత్తరాలు నిర్వహించే సమయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పర్యాటక రంగం అభివృద్ధి గురించి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 13వ శతాబ్దంలో రేచర్ల పద్మనాయకులు నిర్మించిన గిరిదుర్గం పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని దేవరకొండను గతంలో దేవతల కొండగా పిలిచేవారని క్రమంగా దేవతలకుండా దేవరకొండ గా మారిందన్నారు.అదేవిధంగా దేవరచర్లలో అతి పురాతన శివాలయంను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, కృష్ణా బ్యాక్ వాటర్ లో ప్రాంతంలో ఉన్న వైజాగ్ కాలనీకి హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి ప్రతి శని ఆదివారం రోజులలో వేలమంది పర్యాటకులు వస్తున్నారని వైజాగ్ కాలనీ ప్రాంతాన్ని ఏకో టూరిజం గా అభివృద్ధి చేయాలని దేవరకొండ నియోజకవర్గానికి పురాతన చరిత్ర ఉన్నందున దేవరకొండ నియోజకవర్గ ప్రాంతానికి పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అసెంబ్లీలో ప్రస్తావించారు. తెలంగాణ అసెంబ్లీలో దేవరచర్ల శివాలయం ప్రస్తావించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు దేవరచర్ల శివాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ హేమ్లాల్ నాయక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు అతనొక చైతన్య దీప్తి!

మారుమూల పల్లె లో పుట్టి ...

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారాం అనే ఒక కుగ్రామంలో పుట్టి చదువును ఆయుధంగా మరల్చి! విద్యా వ్యవస్థను నెలకొల్పి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాడు . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతంలో పదిమంది కలిసిన చోట విద్యా వ్యవస్థ గురించి చర్చకు వస్తే వెంకట రెడ్డి పేరు చర్చించాల్సిందే, ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త! ప్రైవేట్ కళాశాలపై నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అణిచివేత ధోరణిని ప్రదర్శించింది. ఫీజు రీయంబర్సెంట్ ఇవ్వకుండా, ప్రైవేట్ కళాశాలలను మూసి వేసేలా కఠిన చట్టాలను అమలు చేయడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన గళాని వినిపించాడు. కోదాడ పట్టణం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని చేపట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నించి చివరికి ప్రభుత్వం దిగివచ్చేలా చేశాడు. నాడు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే భయపడే వారు. కానీ విప్లవ భావాలు కలిగిన వ్యక్తి, ఎవరికి తలవంచనే నేపథ్యం కలిగిన బాణాల వెంకటరెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. నాటి జిల్లా మంత్రి బాణాల వెంకటరెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో ఒకానొక దశలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయి ఇబ్బంది అవుతుంది నీ పందా మార్చుకో అంటూ చురక అంటించిన ఎక్కడ బెదరలేదు అదరలేదు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఐఐటి చదువులకు హైదరాబాద్ పట్టణానికి వెళ్లి లక్షల రూపాయల ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉండడానికి గమనించి, కోదాడ పట్టణంలో హైదరాబాద్ తో సమానంగా ఐఐటిని స్థాపించాడు. తక్కువ ఫీజులను తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ డబ్బులు చెల్లించి ఉపాధ్యాయులను తీసుకువచ్చే మంచి విద్యను అందించారు. మంచిర్యాంకులు సాధించి కోదాడ పట్టణానికి తాను స్థాపించిన రేస్ కళాశాల జాతీయస్థాయి లోనే తలమానికంగా నిలిచేలా చేశాడు... అనేకమంది పట్టణ నిరుద్యోగులకు తన కళాశాలలో ఉపాధి కల్పించి ఆసరాగా నిలబడ్డాడు. సంపాదన కోసం కళాశాలలను ఏర్పాటు చేయకుండా , వందలాదిమంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించి, అనేక సేవా కార్యక్రమాలను కొనసాగించి, పేద వర్గాల బాంధవుడిగా, కోదాడ పట్టణంలో చిరస్థాయిగా నిలబడ్డ, బాణాల వెంకటరెడ్డి దూరమై ఎనిమిదేండ్లు గడిచిన, ఇప్పటికీ ఎప్పటికీ ఆయన చిరస్మరణీయుడే.



ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ శుభకార్యంలో పాల్గొన్నారు.ఆయన వెంట వల్లపురెడ్డి,అంజిరెడ్డి, యాదగిరి,రాంరెడ్డి నర్సింహ,సుధాకర్ గౌడ్,రాజు,కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## త్యాగాలతో పునీతమైన భారత కమ్యూనిస్టు పార్టీ

**డిసెంబర్ 26వ తేదీన 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలలోకి**

**డిసెంబర్ 30 తేదీన విప్లవాల పురిటి గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి**

**బూడిద సురేష్ సిపిఐ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి**



మర్రిగూడ, డిసెంబర్ 16, ( జనంసాక్షి) భారత కమ్యూనిస్టు పార్టీ ఈ డిసెంబర్ 26వ తేదీన 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం కుదాబక్ష పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఐ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ మాట్లాడుతూ డిసెంబర్ 30 తేదీన విప్లవాల పురిటి గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో 100 వసంతాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలలో చేసిన త్యాగాల వల్ల ఈ దేశంలో అనేక మార్పులు వచ్చాయని భూసంస్కరణ చట్టాల ద్వారా పేదవారికి భూమి దక్కిందని రైతు సంఘాలను స్థాపించి దున్నేవారికి భూమి కావాలని గొంతెత్తి చాటి చెప్పి ప్రతి పేదవాడికి భూమి దక్కించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని మహిళా సంఘాలను స్థాపించి సమాజంలో మహిళలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను అరికట్టి సమాన పనికి మహిళలకు సమాన వేతనం మహిళలకు ఓటు హక్కు 33% రిజర్వేషన్ అమలు చేయాలని అనేక పోరాటాలు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట యాదగిరి, సహాయ కార్యదర్శి మేతరి యాదయ్య, సీనియర్ నాయకులు పున్నం లక్ష్మయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇస్కిల్ల మహేందర్, పొట్ట అశోక్ , అయితగోని కృష్ణయ్య, గోగు శేఖర్, యాటగిరి, పొట్ట గణేష్, బూడిద వినోద్, గోల్కొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెయిటింగ్ మిషన్ బహుకరణ

ఆత్మకూర్ ఎస్..

మండల పరిధిలోని మక్త కొత్తగూడెం ప్రాథమికోన్నత పాఠశాల కు ఆ గ్రామం ఆర్ఎంపీ డాక్టర్ తిప్పర్తి బిక్షం వెయిట్ మిషన్ ను అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతివారం వెయిట్ ద్వారా తూకం చూసుకుంటూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుఈరు కు వెయిట్ మిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి మల్లిక గ్రామస్తులు నందారపు రామచంద్రం తిప్పర్తి అరుణ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాసీం మృతి బాధాకరం

**- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

చందంపేట జనం సాక్షి డిసెంబర్ 16

నేరడుగొమ్ము మండలం పేర్వాల మాజీ సర్పంచ్ SK.ఖతిజ బషీర్ అమ్మమ్మ SKఖాసీంబీ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం SK.ఖాసీంబీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ SKఖాసీంబీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ SK.ఖతిజ బషీర్,వాడిత్య బాలు,రమావత్ తులసిరామ్,కర్నాటి రవి,హైమద్ షరీఫ్,అబ్దుల్ లాతీఫ్, అనన్, సయ్యద్ ఉసేన్, తదితరులు ఉన్నారు.





## నిర్దేశించిన క్షేత్ర ప్రమాణాలకు అనుగుణంగా పంటలు

**సి ఆర్ ఐ డి ఏ- కేవీకే అధికారి పి రామకృష్ణ**

**రాష్ట్ర విత్తన సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ అధికారి ఎం శివకుమార్**

మోత్కూర్ ,డిసెంబర్ 16 ( జనం సాక్షి)

నిర్దేశించిన క్షేత్ర ప్రమాణాలకు అనుగుణంగా పంటలు ఉన్నట్లు ప్రభుత్వ సి ఆర్ ఐ డి ఏ-కెవికె వ్యవసాయాధికారి పి రామకృష్ణ రాష్ట్ర విత్తన సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ ధృవీకరణ అధికారి డాక్టర్ ఎం శివకృష్ణలు స్పష్టం చేశారు. జిల్లాలోని మోత్కూరు మండలంలో రెడ్ గ్రామ్ రకం టి డి ఆర్ జి -59 క్షేత్ర పరిశీలన పర్యవేక్షించారు. పి. రామకృష్ణ, సి ఆర్ ఐ డి ఏ-కె.వి.కె , ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర విత్తన , సేంద్రీయ ధృవీకరణ అథారిటీ ( టి ఎస్ ఎస్ ఓ సి ఎ) నుంచి విత్తన ధృవీకరణ అధికారి డాక్టర్ ఎం శివకుమార్ తో కలిసి, రైతు కె. భిక్షం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పంటలను పొలాన్ని సోమవారం పరిశీలించారు. జిల్లాలోని, మోత్కూర్ మండలం, ఆరెగూడెం గ్రామంలో రెడ్ గ్రామ్ ( టి డి ఆర్ జి-59) రకము పంటను పర్యవేక్షించారుబీ కంది.పంట నిర్దేశించిన క్షేత్ర ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు ధృవీకరించడానికి. పి. రామకృష్ణ రెడ్గ్రామ్ పాడ్ బోర్ కాంప్లెక్స్ యొక్క ఆర్థిక థ్రెషోల్డ్ లెవెల్స్ (ఈటిఎల్ ) ఆధారిత నిర్వహణ గురించి రైతుకు స్పష్టం చేశారు , టి డి ఆర్ జి-59 యొక్క వైవిధ్య లక్షణాలు , దాని మార్కెట్ డిమాండ్ ను హైలెట్ వివరించారు . ఫీల్డ్ యొక్క భౌగోళిక కో ఆర్డినేట్ల ను సేకరించిన తరువాత, విత్తన ధృవీకరణ అధికారి, హైదరాబాద్ లో ని టి ఎస్ ఎస్ ఓ సి ఎ విత్తన ధృవీకరణ అధికారి డాక్టర్ ఎం శివకుమార్, రైతు చేపట్టిన క్షేత్ర కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. పంటల జన్యు స్వచ్ఛతను కాపాడేందుకు పంట కోత సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి రైతుకు సూచించారు.

## రైతుల సమస్యలు సీఎంతో చర్చించాలని వినతి

**రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారంగా నష్ట పరిహారం ఇవ్వాలి..**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16(జనం సాక్షి):

గౌరెల్లి- భద్రాచలం రోడ్డు లో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు ముఖ్యమంత్రితో చర్చించాలని సోమవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు సిపిఎం పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ గౌరెల్లి-భద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి, ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న ఓపెన్ మార్కెట్ ధర ప్రకారంగా రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని, మార్కెట్లో భూమి ధరలు కోట్ల రూపాయిలు ఉంటే ప్రభుత్వము రైతుల దగ్గర ఎకరాకు 7 లక్షల రూపాయిలు ఇవ్వడం జరుగుతుందని, భూదాన్ పోచంపల్లి, వలిగొండ మండల రైతులు మొత్తం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రోడ్డు పేరుతో రైతులు భూములు కోల్పోవడం వల్ల, రోడ్డున పడే అవకాశం ఉందని, భూమికి బదులు భూమి, ఓపెన్ మార్కెట్ ధర రైతులకు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్ర రెడ్డి, దుబ్బాక జగన్, సిపిఎం సినియార్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నేలకంటి జంగయ్య, పత్తి భిక్షపతి, సామ జంగారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





# పర్యాటక ప్రాంతంగా మోతేగడ్డ వీరన్న ఆలయం

బూర్గంపహాడ్ డిసెంబర్ 16 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధి మోతేపట్టినగర్ పవిత్ర గోదావరి నదీతీరంలో కొలువైన శ్రీవీరభద్రుని ఆలయం పర్యాటక ప్రాంతానికి అనువుగా ఉందని రైన్ వాటర్ ప్రాజెక్టు ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు. సోమవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో పలు ప్రదేశాలను తెలంగాణ పర్యాటకశాఖ పర్యటించి మోతేలోని శ్రీవీరభద్రుని ఆలయాన్ని పడవ ద్వారా వెళ్లి సందర్శించి దేవాలయ విశిష్టతను తెలుసుకున్నారు. గోదావరి నది మధ్యలో ఉన్న దేవాలయాన్ని డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించారు. చిత్రీకరించిన చిత్రాలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జమలరెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ, గిర్దావర్ ముత్తయ్య, కార్యదర్శులు బాలయ్య, మురళి, ఐకేపీ సీసీలు, గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యు వెంకటనర్సయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..



తుంగతుర్తి డిసెంబర్ 16 (జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇటీవల యువజన కాంగ్రెస్ సభ్యులు ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన వారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి యువతకు యువజన కాంగ్రెస్ వారధి లాగ పని చేయాలి అని ఆయన అన్నారు, తప్పకుండా యువజన కాంగ్రెస్ నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ , తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు రామడుగు నవీన్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెద్దబోయిన అజయ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడి కుమార్ యాదవ్, నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మద్దిరాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కూజా ఎల్లేష్,నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ వలీ, తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మరికంటి వెంకటేష్, తుంగతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు చింతకుంట్ల హరీష్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బొడ్డు సాయి , బందం విష్ణు , వంశీ, దుపెల్లి శ్రీకాంత్ మిట్టగడుపుల నవీన్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# యాభై రెండు లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం

## డి ఆర్ డి ఓ పిడి విద్యా చందన

జూలూరుపాడు డిసెంబర్ 16 జనంసాక్షి
జిల్లా వ్యాప్తంగా డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో 481 నర్సరీలో 52 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిఆర్డిఓ పిడి విద్యాచందన తెలిపారు. సోమవారం ఆమె జూలూరుపాడు మండల పరిధిలోని పలు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21 రకాల మొక్కలను నర్సరీలో పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బ్యాగుల్లో మట్టి నింపే కార్యక్రమం పూర్తయిందని, విత్తనాలు నాటుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె నరసాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇళ్ల సర్వే ను ఎప్పటికప్పుడు సమగ్రంగా నిర్వహించి మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. గుండెపుడి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనం వర్కర్లతో మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, ఏపీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేత



భద్రాచలం, డిసెంబర్ 16 (జనం సాక్షి):
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డిఓ దామోదర్ రావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో 20 వార్డులలో అనేకమంది పేదలు నివసిస్తున్నారని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుపేదలను గుర్తించి నిష్పక్షపాతంగా సర్వే చేసి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇవ్వాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఇల్లు లేకుండా అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ కాలం వెళ్లదీస్తున్న నిజమైన పేదలకు న్యాయం జరిగినప్పుడే ప్రజాపాలన అంటారని అన్నారు. భద్రాచలం పట్టణంలో వరద బాధితులకు కరకట్ట నిర్వాసితులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లతో పాటు అట్టి నిర్వాసితులకు నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసినా అవి ముమ్మాటికి కేసీఆర్ నిర్మించిన ఇల్లేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణ, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అంబటి కర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు, గుంజ బాబు, బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, డానియల్ ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక, తెల్లం రాణి, బాడిస నాగరాజు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీను మరణం సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరనిలోటు

## సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య

జూలూరుపాడు డిసెంబర్ 16 జనంసాక్షి
జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు లాకావత్ శ్రీను ఇటీవల మృతి చెందారు. సోమవారం వారి స్వగ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన లాకావత్ శ్రీను సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య హాజరై శ్రీను చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లాకావత్ శ్రీను మరణం సిపిఎం పార్టీకి తీరని లోటుని అన్నారు. శ్రీను ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు ముందుండేవాడని, ప్రధానంగా గిరిజన సమస్యలపై అనునిత్యం పోరాటం చేసేవాడని, వారి హక్కుల కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. రైతుల పక్షాన రైతుల సమస్యలు పై అనేక పోరాటాలకి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం సిపిఎం పార్టీకి, ఉద్యమాలకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మండల కమిటీ సభ్యులు గడిదేసి కనక రత్నం, గార్లపాటి వెంకటి, వల్లమల్ల చందర్ రావు, బానోతు మధు, పేరుమల వెంకటేశ్వర్లు,రాధాకృష్ణ, తాటి పద్మ,బోడ అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

# మాజీ సర్పంచులు అరెస్టు



ఆత్మకూరు ఎస్ డిసెంబర్ 16 జనంసాక్షి: సోమవారం నుండి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లి సమావేశాల్లో సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అసెంబ్లీ సబ్ కమిటీకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న ఆత్మకూరు ఎస్ తాజా మాజీ సర్పంచులను సోమవారం ఉదయం ఆత్మకూరు ఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచుల రాష్ట్ర జేఏసీ కార్యదర్శి మల్లయ్య యాదవ్, సహాయ కార్యదర్శి సనాబోయిన సుధాకర్, గుగులోతు లింగ నాయక్,శ్రీనుతదితరులు ఉన్నారు.

# బిజెపి నూతన బూత్ కమిటీల ఎన్నిక..

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16(జనం సాక్షి):పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్ లో సోమవారం రోజున బిజెపి పార్టీ నూతన బూత్ కమిటీల ఎన్నికను పట్టణ అధ్యక్షులు దబ్బికార్ సాహెష్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి, ఉపాధ్యక్షురాలు మాధవి, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా చేనేత కన్వీనర్ గంజి బసవలింగం సమక్షంలో ఎన్నుకున్నారు. 146వ బూత్ అధ్యక్షులుగా ఈడమోని అంజి యాదవ్, ప్రధాన కార్యదర్శి కుక్కల లింగస్వామి, 147వ బూత్ అధ్యక్షులుగా దొరగాల నరసింహ, ప్రధాన కార్యదర్శి కుక్కల శివ ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా గొలనుకొండ కృష్ణ, కారింగ్ శ్రీకాంత్, పొడుగు భాను, కొండమడుగు నరసింహ, గోలన కొండ శేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆయా బూత్ లలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుద్ర చక్రపాణి, టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు

**18, 19 తేదీల్లో సత్తుపల్లిలో నిర్వహణ**

**600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు**

**హాజరుకానున్న బీవీ రాఘవులు, తమ్మినేని**

**సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలు**

**" పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, (జనంసాక్షి) :
సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మొత్తం ఈ మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ప్రతి మూడేళ్లకోసారి గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు మహాసభలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే సంస్కృతి ఒక్క సీపీఐ (ఎం) పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సాయిబాబు హాజరవుతారని వివరించారు. మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి డివిజన్ కార్యాలయం నుంచి మహాసభల ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు.

**శాఖ నుంచి జాతీయస్థాయి వరకు కార్యవర్గం**

సీపీఐ (ఎం) గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఆనవాయితీ దేశంలో సీపీఐ (ఎం) పార్టీకి మాత్రమే ఉందన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు.

**నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు**

సీపీఐ (ఎం) అంటేనే పోరాటాలు.. ప్రతి మూడేళ్లకోసారి నిర్వహించే మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన పై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గడచిన మూడేళ్లలో సీపీఐ (ఎం) నిర్వహించిన ముఖ్యమైన పోరాటాల గురించి వివరించారు. 2022 అక్టోబర్ లో అశ్వారావుపేట - అదిలాబాద్ వరకు రోడ్లు దిగ్బంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి జిల్లాలో 8 వేల పోడు పట్టాలు సాధించుకున్నామని గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ లో భాగంగా ప్రజల నుంచి తీసుకున్న 820 ఎకరాల భూములను కాపాడగలిగామని చెప్పారు. 350 గ్రామాల్లో కూలి పోరాటాలు నిర్వహించామని తెలిపారు. నాగపూర్ టు అమరావతి, దేవరపల్లి - ఖమ్మం, సీతారామ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జరిపిన భూసేకరణ ద్వారా నిర్వాసితులకు తగిన పరిహారం ఇప్పించడంలో సీపీఐ (ఎం) కృషి ఎనలేనిదని చెప్పారు. జిల్లాలో 3.78 లక్షల మంది రైతులకు గాను 1.20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడంపై పోరాటాలు నిర్వహించామని తెలిపారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా సీసీఏ, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ద్వారా 40 పైగా సెమినార్లు నిర్వహించామన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా 232 కేంద్రాల్లో సభలు నిర్వహించినట్లు చెప్పారు. 2022లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో నిర్వహించినట్లు చెప్పారు. సభలకు లక్ష మందిని సమీకరించి, ఖమ్మానికి 5 వైపుల నుంచి 30 వేల మందితో ఎరుపు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఇవేకాక ధరల పెంపు, పన్నుల పెంపు, బడ్జెట్లో జిల్లాకు తగిన కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలపైనా సీపీఐ (ఎం) పోరాటాలు నిర్వహించిందన్నారు. 400 కేంద్రాల్లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలు నిర్వహించామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నతనడకన సాగుతుండటం, రూ.2వేల కోట్ల అంచనా వ్యయంతో మొదలై నేడు రూ 20 వేల కోట్లకు చేరినా ప్రాజెక్టు అందుబాటులోకి రాకపోవడంపై ఉద్యమాలు నిర్వహించామన్నారు.

**ఆరుచోట్ల వైద్య శిబిరాలు**

ప్రజా పోరాటాలే కాదు ప్రజలకు సర్వీస్ అందించే విషయంలోనూ సీపీఐ (ఎం) ముందుంటుందని ప్రస్తావించారు. గత ఎనిమిది తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో ఆరు చోట్ల పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటి ద్వారా ప్రతినెల 4,000 మంది వైద్యం పొందుతున్నారని పేర్కొన్నారు. వీరికి రూ.100కే రూ.2వేలకు పైగా విలువ చేసే మందులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికీ రూ.20 లక్షల విలువ చేసే మందులను పంపిణీ చేశామన్నారు. వరదల్లో చిక్కుకున్న జనాన్ని తన పార్టీ కార్యకర్తలు రక్షించారని, వరద బాధితులకు భోజనాలు, తాగునీరు, దుస్తులు సమకూర్చినట్లు చెప్పారు. 7000 మందికి పాత దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ మహాసభల్లో భాగంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంపై, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన, ఖమ్మంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు, నిమ్స్ తరహా వైద్య కళాశాల, ఆరు గ్యారంటీల అమలుపై తీర్మానం చేస్తామని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## గోపూజతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్ నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):
పట్టణంలో అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం గోపూజతో ప్రారంభమయ్యాయి. మొదట గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ కావించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణ ధారణ, అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. గోదా అమ్మవారిని, వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్రాలతో, పూలు, తులసిమాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ప్రసాదాలు రుచికరంగా తయారు చేసేట్టుగా ఏర్పాటు గావించారు. మొదట భక్తుల గోత్రనామాలతో పూజ చేసారు. గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, మోహనాచార్యులు, కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, నందయ్య, పొనుగుబాటి అశోక్, రామిశెట్టి రాము, కంచర్ల అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, వెన్న పద్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ రామ మందిరం నందు**



మేళ్ళచెరువు (జనం సాక్షి)
మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోదా భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీరామ మందిరం నందు ధనుర్మాస ఉత్సవములు అత్యంత వైభవోపేతముగా ప్రారంభమైనాయి. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం 6:48 నిమిషాలకు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం, రక్షాబంధనం, తిరుప్పావై మొదటి పాశురం పారాయణం,స్వామివారికి విశేష పూజలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగంలు జరిగినవి. అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, నరగిరినాదుని రంగ భట్టాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు,యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, రామమందిరం వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ నక్క. కొండారెడ్డి, కార్యనిర్వాహణాధికారి నాగెళ్ల.శంబిరెడ్డి, పోశం.వెంకటరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ పందిళ్ళపల్లి.శంకర్ రెడ్డి దంపతులు, సిద్ధం.వెంకటరత్నం దంపతులు,భాస్కర్ రెడ్డి,శాగం రెడ్డి. శంగభిరెడ్డి,కర్నాటి.శంభిరెడ్డి, ఇరిగెల. లక్ష్మీ రామకృష్ణారెడ్డి, పూర్ణయ్య, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం శంబయ్య, శ్రీను,రామారావు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుండి ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి .వేకువజాము నుండే భక్తజనులు మంగళ హారతులతో స్వామివారి దేవాలయమునకు చేరుకొని స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ధనుర్మాస వైభవాన్ని భక్తులకు తెలిపారు.ఈ మార్గశిర మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని కొలిసిన వారికి తమ కోరికలు నెరవేరుతాయని తెలిపారు.స్వామివారి అమ్మవారి అలంకరణలను చూసి భక్తజనులు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్ఠి భక్తబృందం వికాస తరంగిణి మహిళా భక్తులు, గోవింద మాల భక్త బృందం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## ఆలయంలో అయ్యప్పల ఇరుముడులు..

బూర్గంపహాడ్ డిసెంబర్ 16 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు గ్రామంలో కొలువైన శ్రీసత్యనారాయణస్వామి ఆలయం (సత్యదేవుడు) లో అయ్యప్ప దీక్ష తీసుకున్న దీక్షాదారులకు సోమవారం ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ ఇరుముడి కార్యక్రమంలో గురుస్వాములు 41 రోజులు నియమ నిష్టలతో దీక్ష ఆచరించిన స్వాములకు ఇరుముడి కట్టారు. అయ్యప్ప స్వామి శరణుఘోష నడుమ, అయ్యప్ప గేయాలతో ఆలయం మారుమోగిపోయింది. అనంతరం ప్రత్యేక వాహనాల్లో దీక్షాపరులు శబరిమల పయనమయ్యారు. అదేవిధంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీసీతారామ అభయాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షాపరులకు ఇరుమడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయ్యప్ప దీక్షాపరులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మర్కోడు బాలురు ఆశ్రమ పాఠశాలలో దుప్పట్లు పంపిణీ

**-విద్యార్థులకు చలి రక్షణ కోసం దుప్పట్లు పంపిణీ**

**- ప్రధానోపాధ్యాయులు ఈ సం ముత్తయ్య**



ఆళ్లపల్లి డిసెంబర్ 16 (జనంసాక్షి)
విద్యార్థులకు చలికి రక్షణ కోసం దుప్పట్లు పంపిణీ అని ఈసం ముత్తయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని మర్కోడు బాలురు ఆశ్రమ పాఠశాలలో పంపీణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఈసం ముత్తయ్య మాట్లాడుతూ... ఐటీడీఓ సంస్థలు చలికాలం విద్యార్థులకు చలి ఇబ్బందులు కలగకుండా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఆదివాసి విద్యార్థులకు రక్షణ కోసం సేవా దృక్పథంతో అందజేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు చదువులలో క్రీడలలో ఆసక్తి చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవీంద్రబాబు, ఉపాధ్యాయులు బాలకృష్ణ, లక్ష్మయ్య ,రామారావు, లక్ష్మీనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీయడంలో క్విజ్ పోటీలు దోహదం చేస్తాయి..

## గుండ గాని కవిత రాములు గౌడ్.. మాజీ ఎంపీపీ



తుంగతుర్తి డిసెంబర్ 16 (జనం సాక్షి) విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు దోహదపడతాయని మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు సోమవారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డి ఆర్ ఆర్ ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వడ్డల పరిధిలోని 12 పాఠశాలల నుండి 12 టీంలు క్విజ్ పోటీల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ గోట్టిపర్తి 3016 రూపాయలు. ద్వితీయ బహుమతి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు 2016. రూపాయలు తృతీయ బహుమతి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల తుంగతుర్తి 1016 రూపాయలను గెలుపొందారు ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి టీం అభినందిస్తూ గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోక్విజ్ మాస్టర్ గా గోపగాని లింగమూర్తిబీమాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాజీ సర్పంచ్ తునికి సాయిలు నాయకులు గునిగంటి సంతోష్ గోపగాని శ్రీనివాస్ నాగమల్లు వెంకన్న రవికుమార్ వెంకటేష్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




### ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి జన్మదిన వేడుకలు...

తుంగతుర్తి డిసెంబర్ 16 (జనం సాక్షి)
తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ గుండాగానీ కవిత రాములు గౌడ్. జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. మండల నాయకులు తునికి సాయిలు. గుండాగానీ దుర్గయ్య. దొంగరి శ్రీనివాస్. గుడిపాటి వీరయ్య. మల్యాలా రాములు. కడారి దాసు.. విరోజీ నాయక్. శంకర్ నాయక్. జాని. బర్ల సోమన్న. దూదిగాని లింగయ్య.. సురేష్.. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీను. నాయకులు సంతోష్. రవికుమార్ ఉప్పుల నాగమల్లు. సాయి కిరణ్. వెంకటేష్. మల్లి ఖార్జున్. గొపగాని వెంకన్న.మహేందర్ మరియు మహిళలు పాల్గొన్నారు.

**మాజీ సర్పంచ్ గున్ రెడ్డి నారాయణ రెడ్డి,గున్ రెడ్డి మట్టారెడ్డి లను పరామర్శించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**



పి.ఏ.పల్లి,డిసెంబర్ 16 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గున్రెడ్డి నారాయణ రెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి ఇటీవల మరణించడం తో, ఇటీవల అనారోగ్యానికి గురైన గున్ రెడ్డి మట్టా రెడ్డి లను సోమవారం పోల్కంపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్గురి వల్లపు రెడ్డి,రేటినేని ముత్యాపు రావు ,మునగాల అంజి రెడ్డి,మాద సుధాకర్ గౌడ్, వంగాల కృష్ణా రెడ్డి,అర్వపల్లి నర్సింహ,బోడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,రమావత్ దామోదర్, కర్నాటి రవి,రాజు,తదితరులు ఉన్నారు.

### తుంగతుర్తి లో పేదలకు బెడ్ షీట్లు పంపిణీ..



తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన సందర్భంగా పేదలకు సోమవారం మండల కేంద్రంలో 10 మంది పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు. గాదరి కిషోర్ కుమార్ కృషి వల్లనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీను, బొజ్జ సాయి కిరణ్, గోపగాని వెంకన్న, బొంకురి మధు, కందే అంజయ్య, కొండగడుపుల శ్రీకాంత్,కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు,తడకమళ్ల మల్లికార్జున్ కాసర్ల రాజశేఖర్, పొడేటి లతీఫ్, తడకమళ్ళ మధు, కడియం గోపి, ఏపూరి మహేష్ బొంకూరు శ్రీను తదితరులు. పాల్గొన్నారు

# రైతు ఆగ్రహానికి గురికాక తప్పదు..

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన ప్రతిఒక్క హామీని అమలు చేయాలి**

**సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**




ఖమ్మం రూరల్,డిసెంబర్ 16 (జనంసాక్షి): రైతులపట్ల బిఅరెస్ ప్రభుత్వం కనబరిచిన వైఖరినే కాంగ్రెస్ కూడా కొనసాగిస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా హెచ్చరించారు. సోమవారం ఖమ్మం రూరల్ రెవిన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ అనుబంధ సంఘమైన (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ) ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా, దీపావళి సంక్రాంతి అని తాప్సారం చేయకుండా... సాగు చేసుకునే రైతులందరికీ రెండు పంటలకు కలిపి రూ.15 వేల చొప్పున రైతు భరోసాను ఒక్కో ఎకరానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల ఓట్లకు బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్న రకం వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు.అకాల వర్షాలతో వరదలు వల్ల ఖమ్మం మున్నేటి ప్రాంతంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు. అనంతరం తహసిల్దార్ బి. రాంప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ రూరల్ మండలం పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, జిల్లా పార్టీ సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, రైతు సంఘం నాయకులు బానోతు రామకోటి, మామిడి సుదర్శన్ రెడ్డి ,ఏలూరు భాస్కరరావు ,పాసంగుల చంద్రావు, కొయ్య సీతయ్య మామిడి శంకర్ రెడ్డి , మిడ కంటి పెద్ద వెంకటరెడ్డి దండి రంగారావు , వెన్నం భాస్కర్ ,బట్టు బాబు, వెంపటి రాము, పల్లిపాటి అప్పారావు, గూడ బాబు రెడ్డి ,ధరావత్ కృష్ణ, ఘనపారపు నాగయ్య, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మిరియాల నరుణ్ తేజ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్ ,మొదలగు రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**-అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**



ములకలపల్లి, డిసెంబర్ 16 జనంసాక్షి: ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అర్హులైన పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక లబ్ధిదారుడికి మంజూరు చేసి 5 లక్షల తో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ కల్పించాలని డిమాండ్ చేశారు. మిగిలి ఉన్న రైతు రుణాలను తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజ, ఊకంటి రవికుమార్, గుగ్గల ఆదినారాయణ,నిమ్మల మధు, మంచాల సారయ్య,కుంజా రామ్మూర్తి, గుగులోతు రవీందర్, సోయం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు టీవీ వితరణ

జూలూరుపాడు డిసెంబర్ 16 జనంసాక్షి
మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం గ్రామస్తులైన వద్దే మణిందర్ 30 వేల రూపాయల విలువైన టీవీ ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వద్దే వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం టీవీ ని పాఠశాలకు వితరణంగా అందించి నట్లు ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు ఈ విధంగానే సహకరించాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు వద్దే నరసింహారావు, వెంకటనారాయణ, అచ్చయ్య, బాబు, సత్యం, ఆరవత లక్ష్మీనారాయణ, ఆంగోత్ జానకి రాములు, బోద బాబూలాల్, వద్దే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..



**సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు**

మండలంలో కిడ్నీ వ్యాధి గ్రస్తులు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుండిపిన్ని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధిక సంఖ్యలో డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, డయాలసిస్ సేవలు కోసం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే బెడ్లు ఖాళీగా లేవని , ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని, దీంతో డయాలసిస్ సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సరైన సమయంలో డయాల్సి సేవలు అందక చిన్నారులు మహిళలు సైతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండలం లోని అనంతరం గ్రామంలో ఈ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని, ఈ వ్యాధితో గ్రామంలో మరణాలు సైతం రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయని, సరైన సమయంలో ప్రభుత్వ వైద్యం అందకపోవడంతో ఈ మరణాలను సంభవిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గిరిజనులు అధికంగా ఉన్న మండలం కావడంతో ప్రైవేట్ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో, ప్రభుత్వ అందించే వైద్యం కోసం ఎదురుచూస్తూ మృత్యువాత పడుతున్నారన్నారు. తక్షణమే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



# ఆర్థిక సహాయం అందజేత..

**పల్లె చుక్కయ్యను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

కోదాడ,జనంసాక్షి:
అనంతగిరి మండలం వెంకట్రాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె చుక్కయ్యను ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరామర్శించారు.ఇటీవల కాలుకు చికిత్స కావడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించి,ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు అందించారు.వారికీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చినట్లు చుక్కయ్యకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే సహకారం,చొరవతో భవిష్యత్తులో పార్టీ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ వేదాంతరావు,వెంకన్న,ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

హుజూర్ నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):
పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభ మైనాయి. ఆలయంలోని శ్రీకృష్ణ, గోదా దేవి విగ్రహాలకు అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో, పూలు, తులసిమాలలతో అలంకరించారు. భద్ర పీఠంపై అదిష్టింపజేశారు. మొదట గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం చేసి అఖండ దీపారాధన వెలిగించారు. శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు. మహిళలు గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలను వీనుల విందుగా చదివారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సారధ్యంలో శ్రీమాన్ ముడుంబ దామోదరా చార్యులు తమిళ భాషలో వున్న తిరుప్పావై పాశురాలకు అర్థం చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పురుషోత్తమశర్మ, చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, మహిళలు సుకన్య, కొత్త లలిత, కౌలూరు శైలజ, ఆండాళ్ళు, పద్మ, సుకన్య, సుగుణ, జ్యోతి, రమణమ్మ, భారతమ్మ, వెంకటరమణ, దుర్గ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో భర్త,అత్తకు జైలు శిక్ష జరిమానా

### యస్.పి : శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో,డిసెంబర్16,(జనం సాక్షి)
వరకట్న వేధింపుల కేసులో ఫ్యామిలీ కోర్టు కమ్ థర్డ్ ఏ డి జె జడ్జి నిందితులైన్ భర్తకు రెండు సంవత్సరాల ఏనిమిది నెలలు,అత్తకు ఒక సంవత్సరం జైలు శిక్ష జరిమానాను విధించినట్లు జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.బాధితురాలు నకిరేకల్ పట్టణానికి చెందిన ఏలే భావాని,నల్లగొండ పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన ఏలె హరీష్ తో 2017 లో వివాహంచేసుకోగా,వివాహ సమయంలో పెద్దల సమక్షంలో కొంత కట్నం అప్పజెప్పారు.కొన్ని రోజుల తర్వాత నిందితుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి అదనపు కట్నం కొరకు భార్యను మానసికంగా శారీరకంగా వేదించగా నకిరేకల్ పోలీస్ స్టేషన్లో సి ఆర్ నెంబర్.63/2020 ఎస్సీ నెంబర్.259/2021 యు/ఎస్ 498 (ఎ) 324,313 ఐపిసి సెక్షన్ 3%ు%4 ఆప్ డిపి యాక్ట్ ప్రకారం, నిందితుల పైన కేసు నమోదు చేసి,దర్యాప్తు అనంతరం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బాలగోపాల్ సిఐ,ఛార్జ్ షీట్ కోర్ట్ కి అందజేశారు. సోమవారం ఫ్యామిలీ కోర్టు కమ్ 3 అర్ డి, ఏ డి జె దుర్గాప్రసాద్ తీర్పు వెల్లడించారు.నిందితుడుకి2 సంవత్సరాల 8 నెలల జైలు,వేల రూపాయల జరిమానా,అత్తకు1సంవత్సరం జైలు శిక్ష,5వేలు రూపాయలు జరిమానా విధించారు.ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి సాక్షాలను,కోర్టుకి అందజేసి,నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వి.బాలగోపాల్ ఇన్స్పెక్టర్,ఏ పి పి జవహర్ లాల్,ప్రస్తుత ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ ఇన్స్పెక్టర్,కోర్ట్ కానిస్టేబుల్ సుధాకర్,కోర్టు లైనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి.నరేందర్,కానిస్టేబుల్ మల్లికార్జున్ లను జిల్లా యస్.పి అభినందిచారు.

# స్వయం ఉపాధి మోటార్ రంగ కార్మికులను కాపాడుకుందాం

**టి యు సి ఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**

**ఆటో మోటార్ కార్మికులను ఐక్యం చేద్దాం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న**



**టేకులపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి):**
స్వయం ఉపాధిలో పనిచేస్తున్న మోటార్ రంగ కార్మికులను కాపాడుకుందాం అని, ఆటో మోటార్ కార్మికుల అందరం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో %ు% మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్, రిజిస్ట్రేషన్ నంబర్, బి 2540, టియుసిఐ అనుబంధం రాష్ట్ర 2 వ, మహా సభను జయప్రదం చేయాలని మహాసభకు ముద్రించిన ప్రచార కరపత్రాలను టేకులపల్లి లో సోమవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టేకులపల్లి లో జరగాల్సిన ఆటో మోటార్ నిర్మాణ జనరల్ బాడీని వాయిదా వేయడం జరిగింద న్నారు. నేడు రాష్ట్రంలో లక్షలాదిమంది ఆటో మోటార్ కార్మికులు ప్రభుత్వం మీద ఆధారపడ కుండా స్వయం ఉపాధితో జీవిస్తున్నారని,వీరికి ఎటువంటి ప్రభుత్వ సహాయం అందడం లేదన్నారు. పైగా పన్నుల రూపాన ప్రభు త్వానికి వందలకోట్ల రూపాయలు చెల్లిస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం రోడ్డు ప్రమాదాల కు డ్రైవర్లే కారణమని జరిమానాల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జై జవాన్ జై కిసాన్ జై డ్రైవర్ అన్న అని ప్రకటించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం 2019 మోటర్, రవాణా సవరణ చట్టం తెచ్చిందని,ఈ సవ రణ చట్టంలో 200 సెక్షన్లో ఏర్పాటు చేశారన్నారు. భారీ జరిమానాలు విధించే విధంగా రూపొందించా రు. జరిమాను లతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారని, డ్రైవర్లను ఖూనీకోరులుగా మార్చి జైల్లో నిర్బంధించే విధంగా చట్టం రూపొందించడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఒరగపెట్టిం ది ఏమీ లేదని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాలయాపన చేస్తున్నదని విమర్శించా రు. ఎన్నికల మేనిఫెస్టోలో మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని హామీని ఇచ్చారని, కానీ నేటికీ సంవత్సరకాలం అవుతున్న అమలుకు నోచుకోవడంలేదన్నారు. ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభను ఈనెల 22న హైదరాబాదులో జరుపుతున్నందున,ఈ మహాసభలో కాంగ్రెస్ ఇచ్చిన, ఆటో డ్రైవర్లకు, లారీ తదితర డ్రైవర్లకు ఇచ్చిన హామీలపై పోరాడేందుకు పోరాట కర్తవ్యా లను రూపొందించుకొనుటకు, ఆటో, లారీ, డీసీఎం ట్రాలీ, టాక్సీ,మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్,జి మదార్, జె రవీందర్, బి లింగ, బి రఘు, ఎస్ శ్రీను,ఏ శంకర్, టి శ్యామ్, రవితేజ, పి కృష్ణ, డి రాజేష్, సిహెచ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ గేమ్ కు గుర్రంపోడు మోడల్ స్కూల్ కు చెందిన 22 విద్యార్థులు ఎంపిక



గుర్రంపోడు డిసెంబర్ 16 (జనంసాక్షి):
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఎస్ జి ఎఫ్ అండర్ 19 నెట్ బాల్ గేమ్ కు మోడల్ స్కూల్ కు చెందిన 22 విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగినది, పురుషుల విభాగంలో 11 మంది స్త్రీల విభాగంలో 11 మంది సెలెక్ట్ కావడం జరిగినది, 14వ తారీకు మహబూబాబాద్ నెల్లికుదూర్ గౌడ్ జూనియర్ కాలేజీ నందు గేమ్స్ లో పాల్గొన్నారు వీరిని గుర్రంపూడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి,పి ఈ టి జి సత్యనారాయణ,స్కూల్ ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించడం జరిగినది.

## అర్హులైన పేదలకు ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి

**-టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా**



హుజూర్ నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):
అర్హులైన పేదవారికి ఇల్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఎండి. అజీజ్ పాషా అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని 19వ వార్డులో ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే చేస్తున్న అధికారులు,తో లబ్ధిదారులతో కలిసి సర్వే తీరును ఎండి.అజీజ్ పాషా, మున్సిపల్ ఆఫీసర్ ఎన్విరాన్మెంట్ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని, ఇండ్లు ఎలా నిర్మించుకోవాలో లబ్ధిదారులు ఇష్టానుసారం నిర్మాణం చేసుకోవచ్చునని, ఎలాంటి కండిషన్లో లేవని కానీ టాయిలెట్స్ మాత్రం నిర్మాణం చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులను ఈ సర్వే ద్వార ప్రభుత్వం ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, జింజిరాల సైదులు, ఎస్.కె మోహిన్, ఉద్ధగిరి నరసమ్మ, ఎస్ కే కరీమా, కలమ్మ, ఉమా, ఆనంద్, వాలీ, సైదా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్నా..

**తాటికొండ సీతయ్య.. గుండ గాని కవితా రాములు గౌడ్.. మాజీ ఎంపీపీలు..**



తుంగతుర్తి డిసెంబర్ 16 (జనంసాక్షి)
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు గుండగాని కవిత రాములు గౌడ్. తాడికొండ సీతయ్యలు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 2500ఆర్థికసాయం.. ఆడపిల్లలకు స్కూటీలు. కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం. ఆసరా పెన్షన్ 4000 రూపాయలు ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు.. ఈ అసెంబ్లీ సమావేశల్లో వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రకటించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షులు తునికి లక్ష్మి. తాటికొండ సోమలక్ష్మి. రెగటి మంజుల. అకారపు మంజుల. బొంకూరి విమల.కలకొట్ల నర్సమ్మ. ప్రేమలత..మాచర్ల బొందమ్మ. చింతకుంట్ల ముత్తమ్మ. తదితరులు పాల్గొన్నారు..



## జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థి

దేవరకొండ, డిసెంబర్ 16(జనం సాక్షి)

జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో దేవరకొండ పెంచికల్పహాడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని కాటమోని సహస్ర (10వ ) ద్వితీయ బహుమతి సాధించింది. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలకు జిల్లాలోని వివిధ మండలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో ఆదర్శ పాఠశాల పెంచికలపహాడ్ దేవరకొండ 10 వ తరగతి విద్యార్థి కాటమోని సహస్ర ద్వితీయ బహుమతి పొందినది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల విద్యాధికారి నాగేశ్వరరావు, దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు గణితం పై ఆసక్తి పెంచుకొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాటమోని సహస్ర ని, ప్రిన్సిపాల్ ఎం.ఆశీర్వాదం, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు సి హెచ్ నాగరాజు గౌడ్ ,ఇతర ఉపాధ్యాయులు అభినందించారు .

## వాస్తురత్న సత్యనారాయణ కు వారణాసిలో వేదిక్ జ్యోతిష్ ఎక్స్ లెన్స్ అవార్డు



వేములపల్లి,డిసెంబర్ 16 (జనంసాక్షి):

మిర్యాలగూడకు చెందిన వాస్తు రత్న,వాస్తుబ్రహ్మ, అవార్డుగ్రహీత ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ వేదిక్ జ్యోతిష్ ఎక్స్ లెన్స్ అవార్డును అందుకున్నారు. సోమవారం వారణాసి లోని రడీసన్ హోటల్,లోనిర్వహించిన ఇంటర్నే షనల్ వేదిక్ ఆస్ట్రాలజి ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేదిక్ ఆస్ట్రాలజి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమం లో మిర్యాలగూడ కు చెందిన వాస్తురత్న,వాస్తు బ్రహ్మ అవార్డు గ్రహీత ప్రముఖ వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ యాదవ్ కు వేదిక్ జ్యోతిష్ ఎక్స్ లెన్స్ అవార్డును అయోధ్యకు చెందిన జగద్గురు రామానుజా చార్య జీ మహరాజ్ “విద్యా భస్కర్ జీ మహరాజ్ “ చేతులమీదుగాఅందుకున్నారు ఈ కార్యక్రమానికి ప్రముఖ జ్యోతిష్యులు, వేదపండితులు పీఠాధిపతులు,మఠాధిపతులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటం ప్రతి భారతీయుని భాద్యతగా భావించాలని కోరారు.ప్రతిక్షణం హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనిత పిచ్చే స్వామీజీల చేతుల మీదుగావేదిక్ జ్యోతిష్ ఎక్స్ లెన్స్ అవార్డును అందుకోని అరుదైనగౌరవం పొందడం అదృష్టంగా భావిస్తున్నట్టు మామిడి సత్యనారాయణ యాదవ్ తెలిపారు.

### ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్– 2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 16857 అభ్యర్థులకు గాను ఉదయం జరిగిన పరీక్షకు 8479 (50.29 శాతం) హాజరు కాగా 8378 మంది పరీక్షకు గైర్హాజర య్యారని తెలిపారు.మధ్యాహ్నం జరిగిన పరీక్షకు మొత్తం అభ్యర్థులు 16857 గాను 8470 పరీక్షకు (50.24శాతం) హాజరయ్యా రని, 8387 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. గ్రూప్ –2 పరీక్షలు ముగిసినందున ఈ పరీక్షా నిర్వహణలో పాల్గొన్న ప్రతి అధికారికి, ఉద్యోగికి, సిబ్బందికి అభినందనలు తెలిపారు.జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు ఏర్పాట్లు ఘనంగా చేసి పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించిన జిల్లా పోలీసు సిబ్బందికి, అధికార సిబ్బందికి అభినందనలు తెలిపారు.



## యువ కిషోరానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ వి నాయకులు

రామన్నపేట, డిసెంబర్ 16 (జనంసాక్షి):

తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్వి నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారు పెద్దబోయిన మురళి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, ఆవుల లక్ష్మి నారాయణ, బిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ , బిఆర్ఎస్వి నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి చినపాక. రమేష్ తదితరులు ఉన్నారు.

## గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)

:జిల్లాలో గ్రూప్–2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలతో పాటు పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.బందోబస్తు నిర్వహణలో సిబ్బంది అందరూ బాగా పని చేశారని అన్నారు.అన్ని స్థాయిలలో పోలీస్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ రవి, సూర్యాపేట టౌన్ సిఐ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్,బందోబస్తు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ బ్యూరో,డిసెంబర్16, (జనం సాక్షి) : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి,తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్ఎం

దేవరకొండ ఆర్టీసీ డిపో బలోపేతం కావాలంటే ప్రతి సిబ్బంది కష్టపడి పని చేయాలని, బస్టాండ్ తో పాటు డిపో ఆవరణలు పరిశుభ్రంగా ఉంచాలని నల్గొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానీ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్టీసీ డిపోను ఆర్ ఎం సందర్శించారు. ఈ సందర్భంగా డిపో కార్యాలయం, గ్యారేజ్, బస్ స్టేషన్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు , డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నలగొండ బ్యూరో,డిసెంబర్16,(జనసాక్షి)

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై ఆమె సమీక్షించారు.రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్,వ్యవసాయ తదితర శాఖల వద్ద ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని,ఈ శాఖల అధికారులు ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ముఖ్యంగా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా ఉండాలని అన్నారు.వచ్చే వారం నాటికి అన్ని శాఖలు సాధ్యమైనంత ఎక్కువ ఫిర్యాదులను పరిష్కరించాలని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయాలని,ఇందుకు సంబంధించి ఆర్డీవోలు,తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తీసుకోవాలని,గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోకూడదని ఆమె కోరారు.కాగా ఈ సోమవారం 50మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



